www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 15 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 8,బుధవారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 15 | Rangareddy | Editor : Yela Purushotham | 8,Wedenesday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# గంజాయి కాటు.. యువత బతుకు ఆగం!

**ఉమ్మడి మేడ్చల్ మండల పరిధిలో మత్తు రాజ్యం!**

**చిటికెలో దొరుకుతున్న మరణం..**

**పల్లెల్లో నిరాటంకగా గంజాయి విక్రయాలు!**




మేడ్చల్ ప్రతినిధి:- ఏప్రిల్ 7 (నగర నిజం)ఒకప్పుడు గంజాయి అంటే కేవలం నగరాలకే పరిమితం. కానీ ఇప్పుడు ఉమ్మడి మేడ్చల్ మండల పరిధిలోని గ్రామాలు మత్తు పొగలతో నిండిపోతున్నాయి. పచ్చని పొలాలు ఉండాల్సిన చోట గంజాయి రక్కసి వికటాట్టహాసం చేస్తోంది. పుస్తకాలు పట్టాల్సిన విద్యార్థుల చేతులు సిగరెట్లలో గంజాయి నింపుతున్నాయి. ఎంతో భవిష్యత్తు ఉన్న యువత మత్తులో జోగుతూ తమ బతుకులను బుగ్గి చేసుకుంటున్నారు. మండలంలోని గల్లీ గల్లీలో ఈ మహమ్మారి పాకిపోవడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.

**పల్లెలకు చేరిన 'ప్యాకెట్' సంస్కృతి**

గతంలో నగర శివార్లకు వెళ్తే తప్ప దొరకని గంజాయి, ఇప్పుడు మండలంలోని కిల్లీ కొట్లు, నిర్మానుష్య ప్రాంతాలు, చెరువు గట్ల వద్ద యథేచ్ఛగా లభిస్తోంది. కేవలం రూ. 200 నుంచి రూ. 500 ధరకే చిన్న చిన్న పొట్లాలుగా చేసి విక్రయిస్తున్నారు.

టార్గెట్ యువతే: ఉమ్మడి మండల పరిధిలోని కాలేజీ విద్యార్థులు, నిరుద్యోగ యువతను టార్గెట్ చేస్తూ ముఠాలు తమ నెట్‌వర్క్‌ను విస్తరించాయి.

సరఫరా మార్గాలు: హైవేలకు ఆనుకుని ఉండే గ్రామాలు కావడంతో, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల ద్వారా నిశ్శబ్దంగా గంజాయి లోపలికి ప్రవేశిస్తోంది. అక్కడి నుండి లోకల్ ఏజెంట్ల ద్వారా పల్లెల్లోని మారుమూల సందులకు చేరుతోంది.

**నిఘా ఉన్నా ఆగని దందా!**

పోలీసులు నిరంతరం దాడులు చేస్తూ, గంజాయి స్వాధీనం చేసుకుంటున్నప్పటికీ, మండలంలోని గ్రామాల్లో విక్రయాలు మాత్రం తగ్గడం లేదు. ప్రధాన సరఫరాదారులను పట్టుకోవడంలో వైఫల్యం చెందడం వల్లే ఈ పరిస్థితి తలెత్తుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ గ్రామ కమిటీలు వేసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**మేల్కోవాల్సిన సమయం ఆసన్నమైంది!**

గంజాయి మహమ్మారిని తరిమికొట్టాలంటే కేవలం పోలీసుల వల్లే సాధ్యం కాదు.తల్లిదండ్రుల బాధ్యత: పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనించాలి.

**అవగాహన సదస్సులు:**

మండలంలోని స్కూల్స్, కాలేజీల్లో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై నిరంతరం చర్చలు జరపాలి.సామాజిక నిఘా: గ్రామంలో ఎక్కడైనా కొత్త వ్యక్తులు తిరుగుతున్నా, అనుమానాస్పద విక్రయాలు జరుగుతున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.గంజాయి అనేది కేవలం ఒక వ్యసనం కాదు, అది ఒక తరం భవిష్యత్తును మింగేసే రక్కసి. ఉమ్మడి మేడ్చల్ మండలంలోని పల్లెల్లో మత్తు గాలిని తరిమికొట్టి, యువతకు మంచి దారి చూపించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

**కోడ్ లాంగ్వేజ్‌లో బిజినెస్.. వాట్సాప్ గ్రూపుల్లోనే ఆర్డర్లు!**

గంజాయి విక్రేతలు ఇప్పుడు హైటెక్ అయ్యారు. ఉమ్మడి మేడ్చల్ మండలంలోని యువతను ఆకర్షించడానికి వాట్సాప్, టెలిగ్రామ్ వంటి యాప్స్ ద్వారా రహస్య గ్రూపులు ఏర్పాటు చేసుకుని 'కోడ్' భాషలో మాట్లాడుకుంటున్నారు. "స్టఫ్", "ప్యాకెట్", "గ్రీన్" వంటి పేర్లతో ఆర్డర్లు తీసుకుని, ఎంపిక చేసిన పాడుబడిన భవనాలు లేదా పొలాల వద్ద డెలివరీ చేస్తున్నారు.

**చిన్నాభిన్నమవుతున్న కుటుంబాలు**

గంజాయి వాడకం వల్ల మండలంలోని గ్రామాల్లో నేర ప్రవృత్తి పెరుగుతోంది. మత్తుకు డబ్బులు సరిపోక ఇంట్లో దొంగతనాలు చేయడం, తల్లిదండ్రులతో గొడవ పడటం నిత్యకృత్యమైంది. మేడ్చల్ మండల పరిసరాల్లో ఇటీవల జరిగిన కొన్ని చిన్నపాటి ఘర్షణల వెనుక గంజాయి మత్తు ఉందని స్థానికులు బలంగా అనుమానిస్తున్నారు. మత్తులో విచక్షణ కోల్పోయి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి.

## నగరనిజం జిల్లా అనుబంధం

# వరల్డ్ హెల్త్ డే సందర్భంగా బెస్ట్ ఆశా వర్కర్

## అవార్డు అందుకున్న మేకల జ్యోతి





వలిగొండ, ఏప్రిల్ 7,( నగర నిజం )యాదాద్రి భువనగిరి జిల్లావరల్డ్ హెల్త్ డే సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బెస్ట్ ఆశా వర్కర్‌గా మేకల జ్యోతి అవార్డు అందుకున్నారు. వర్కట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సంగం గ్రామంలో ఆశా వర్కర్‌గా సేవలందిస్తున్న జ్యోతికి డీఎంహెచ్‌వో సార్ చేతుల మీదుగా ఈ అవార్డు ప్రదానం చేయబడింది.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆశా వర్కర్ల పాత్ర ఎంతో కీలకం. మేకల జ్యోతి చేసిన సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయి" అని ప్రశంసించారు.అవార్డు అందుకున్న మేకల జ్యోతి మాట్లాడుతూ, "నాకు ఈ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉంది. ప్రజలకు సేవ చేయడం నా బాధ్యతగా భావిస్తూ ఇంకా మరింత కృషి చేస్తాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యులు డాక్టర్స్ సత్య, సుమన్, కళ్యాణ్, డాక్టర్ జ్యోతి మేడం మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు. కార్యక్రమం సాఫీగా కొనసాగింది.

# సామాన్యుడి ధైర్యం.. సమాచార హక్కు చట్టం...

**రాష్ట్రస్థాయి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అవగాహన సదస్సు**

**రవీంద్ర భారతిలో నిర్వాహణ**

**ప్రజల్లో చైతన్యం పెంచేందుకు మీడియా ఎన్జీవోల పాత్ర కీలకం**

**సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ మాజీద్ అలీ**



నగర నిజం ఏప్రిల్ 07 సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు.సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) సామాన్యుడికి కొండంత ధైర్యమని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ మాజీద్ అలీ అన్నారు. హైదరాబాదులోని రవీంద్ర భారతి లో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జాతీయ చైర్మన్ డా. చంటి ముదిరాజ్,రాష్ట్ర అధ్యక్షులు సూర్య స్రవంతి చేతుల మీదుగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి నియామక పత్రాన్ని అందించారు. అనంతరం మాజీద్ అలీ మాట్లాడుతూ.. పారదర్శకమైన పాలనకు ఆర్టిఐ ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రభుత్వ పాలనలో ఎలాంటి రహస్యాలు ఉండకూడదని తెలిపారు. సమాచార హక్కు చట్టం మాత్రమే కాదు- పాలనలో పౌరులు భాగస్వామ్యం కావడం అని అభిప్రాయపడ్డారు. ఈ చట్టాన్ని వ్యక్తిగత అవసరాలకు కాకుండా.. సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించాలని అన్నారు.2005లో సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిందని,దీనితో పాలనలో పారదర్శకత పెరిగిందని చెప్పారు. జవాబుదారీతనం పారదర్శకంగా పనిచేసేందుకు సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరే సమాచారాన్ని అందించడంలో పీఐవో, ఏపీఐవో ల బాధ్యత కలిగి ఉండాలన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరిన సమాచారం అందించాలని సూచించారు. సమాచార హక్కు చట్టం 2005 లోని అంశాలు, ఆర్టిఐ దరఖాస్తు విధానం, దరఖాస్తుల స్వీకరణ, దరఖాస్తు ఫీజు, ఇవ్వాల్సిన సమాచారం, పీఐవో, ఏపీఐవో ల బాధ్యతలు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ జాతీయ చైర్మన్ డా. చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు సూర్య స్రవంతి, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్, రాష్ట్ర కోఆర్డినేటర్ కొంగటి రాజ్ కుమార్, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృత్యువుతో సవాల్.. మేడ్చల్ జాతీయ రహదారిపై ప్రమాదకర ప్రయాణం!




మేడ్చల్, ఏప్రిల్ 7(నగరనిజం)రద్దీగా ఉండే జాతీయ రహదారిపై ఏ చిన్న అజాగ్రత్త జరిగినా ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. కానీ, కొందరు చేస్తున్న సాహసాలు చూస్తుంటే మృత్యువుతో ఆటలాడుతున్నట్లు అనిపిస్తోంది. మేడ్చల్ జాతీయ రహదారి (చీస 44) పై మంగళవారం మధ్యాహ్నం కనిపించిన ఈ దృశ్యం వాహనదారులను విస్మయానికి గురిచేసింది.

**ప్రాణాలను పణంగా పెట్టి..**

ఒక సరుకు రవాణా ఆటో వెనుక భాగంలో ఒక బాలుడు ఎంతో ప్రమాదకరంగా వేలాడుతూ ప్రయాణిస్తున్నాడు. వాహనం వేగంగా వెళ్తున్నా, పక్కనే భారీ వాహనాలు దూసుకుపోతున్నా ఏమాత్రం భయం లేకుండా ఆ బాలుడు కేవలం ఒక చేత్తో ఆటో ఇనుప చట్రం పట్టుకుని కూర్చున్నాడు. పట్టు తప్పినా లేదా వెనుక నుంచి ఏదైనా వాహనం ఢీకొట్టినా భారీ ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది.

**పర్యవేక్షణ కరువు:**

సాధారణంగా మేడ్చల్ మీదుగా నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇంతటి రద్దీ మార్గంలో ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలు సాగుతున్నా అటు వాహనదారులు గానీ, ఇటు అధికారులు గానీ నియంత్రించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా మైనర్ బాలురు ఇలాంటి సాహసాలు చేయడం వారి తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపాన్ని కూడా సూచిస్తోంది.రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు ప్రాణాంతకమవుతున్నాయి. పోలీసులు, రవాణా శాఖ అధికారులు స్పందించి జాతీయ రహదారిపై ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలను అరికట్టాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆరు గ్యారంటీలను గాలికొదిలేసిన ప్రభుత్వం

**నిరుద్యోగుల హామీలు నీట మూటలేనా ?**

**తులేకలాన్ గ్రామ వార్డు సభ్యులు సత్తు సింహాద్రి రెడ్డి**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 7 ( నగరనిజం ) : విద్యతో పాటు ఆరు గ్యారంటీలను ప్రభుత్వం గాలికొదిలేసిందని, ప్రజాపాలన పేరుతో గద్దెనెక్కిన ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిందని తులేకలాన్ గ్రామపంచాయతీ 1వ వార్డు సభ్యులు సత్తు సింహాద్రి రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాష్ట్రంలో నిరుద్యోగుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని, ఉద్యోగాలు, నోటిఫికేషన్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నికల ముందు ఎఐసీసీ నేతలు రాహుల్, ప్రియాంక గాంధీలను పిలిపించి తమ ప్రభుత్వం వస్తే జాబ్ నోటిఫికేషన్లు వేస్తామని, నిరుద్యోగులకు రూ. 4వేల భృతి ఇస్తామని హామి ఇచ్చారన్నారు అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏండ్ల కాలంలో నిరుద్యోగ భృతి చెల్లించిన దాఖలాలు లేవన్నారు. విద్యాశాఖ వల్ల ఆ శాఖకు ఎలాంటి న్యాయం జరగడం లేదని, ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమయ్యాయని, ఉపాధ్యాయులకు కనీసం టాయిలెట్లు కూడా లేవని, సౌకర్యాలు లేక విద్యావ్యవస్థ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వం తక్షణమే నిరుద్యోగ భృతి అందజేయాలని, జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కూడా అమలు చేయాలన్నారు. లేని పక్షంలో ప్రభుత్వం మెడలు వచ్చేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తామని సత్తు సింహాద్రి రెడ్డి స్పష్టం చేశారు.

# అంబేద్కర్ జయంతి బహిరంగ సభకు పాంప్లెట్ల విడుదల





కొడంగల్, 07 మార్చ్ (నగర నిజం) : మంగళవారం కొడంగల్ లో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న ఉమ్మడి పాలమూరు జిల్లా స్థాయి బహిరంగ సభకు సంబంధించిన పాంప్లెట్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పడం కోసం ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు వెన్నిచేడు చెన్నప్ప, ఇన్చార్జి కాశీనాథ్, జనరల్ సెక్రటరీ బొంబాయి తిమ్మప్ప, కోశాధికారి పి అంజి, బొమ్రాస్పేట్ అధ్యక్షుడు రమేష్, దౌల్తాబాద్ అధ్యక్షుడు ఎం బి శ్రీనివాస్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు ఎండి కాసిం, సీనియర్ నాయకుడు చిన్నారం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ రిత్య పదవీ విరమణ సహజమే ఆల్ ఇండియా ఎన్ఐసీ అడ్వైజర్ కమిటీ చైర్మన్ సింగారపు శ్రీనివాస్




మొయినాబాద్, ఏప్రిల్ 07 (నగర నిజం): ప్రభుత్వ, ప్రైవేటు పరంగా ఉద్యోగ రిత్య సమాజంలో పదవీ విరమణ అనేది సహజమేనని ఆల్ ఇండియా ఎన్ఐసీ అడ్వైజర్ కమిటీ చైర్మన్ సింగారపు శ్రీనివాస్, వికారాబాద్ ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ శ్రీరాములు, ఏజీఎం సుందర్ ఆలీలు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో గల పావని రిసార్ట్లో చేవెళ్ల డివిజన్ డెవలప్మెంట్ ఎల్ఐసీ అధికారి వెంకటస్వామి పదవీ విరమణ సన్మాన సభను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాణయ్య, వికారాబాద్ బ్రాంచ్ ప్రెసిడెంట్ కిచ్చన్నగారి వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో దంపతులకు వీడ్కోలు, సన్మాన సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వారు పాల్గొని దంపతులను గజమాలతో సన్మానించి పూలహారాలు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబంలో జీవిత భీమా అనేది ఎంతో ముఖ్యమైనదని అన్నారు. నేటి ప్రపంచ సమాజంలో ప్రమాదాలు ఎన్నో జరుగుతున్నప్పటికి ఎల్ఐసీ బీమా దేశవ్యాప్తంగా ప్రజలకు అండగా ఉందని తెలిపారు. భీమా పాలసీ ప్రతి ఒక్కరు తీసుకోని తమ బావితరాలకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. జాతీయ స్థాయిలో ఎన్ఐసీ భీమా ఎంతో మంది సద్వినియోగం చేసుకోవడం గర్వకారణంగా ఉందని తెలిపారు. వెంకటస్వామి చేవెళ్ల డివిజన్ డెవలప్మెంట్ ఎల్ ఐసీగా పని చేస్తు పద వీ విరమణ పొందడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం వెంకటస్వామి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి మొయినాబాద్ మండలంలో ఎస్ఐసీ ఏజెంట్గా పని చేస్తు ప్రజలకు సేవలు అందించడమే కాకుండా పాలసీలు నిర్వహిస్తు ప్రమాద వశాత్తు మరణించిన వారికి భీమా ద్వారా రావాల్సిన ఆర్థిక సహాయాన్ని చేకూర్చడం తనవంతు కృషిగా పని చేయడం జరిగిందని సూచించారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ రిత్య సహజమేనని ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మరింత సేవలు చేసేందుకు సాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ప్రెసిడెంట్ సుదర్శన్, బ్రాంచ్ ప్రెసిడెంట్ వెంకట్రెడ్డి, కార్యదర్శి విజయేందర్, కన్వినర్ కృష్ణకుమార్ గౌడ్, వెంకటస్వామి, యూనిట్ ఏజెంట్లు తమ్మలి మానయ్య, కరుణాకర్, రాములు, శ్రీధర్, అర్చన, లావణ్య, మల్లయ్య, పాండురంగారెడ్డి, నర్సింహులు, మనోహర్, శంకర్పల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఇంటింటికి కార్యక్రమంని మండల కమిటీల ఆధ్వర్యంలో శ్రీనివాస్ ప్రారంభం





మొయినాబాద్, ఏప్రిల్ 07(నగర నిజం): సిపిఐ ఇంటింటికి కార్యక్రమం భాగంగా మొయినాబాద్ మండల కేంద్రంలో మండల కమిటీల ఆధ్వర్యంలో శ్రీనివాస్ అధ్యక్షతన ఇంటింటికనే కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు వడ్ల మంజుల ముఖ్య అతిథుల భారతీయ అధ్యక్షుడు కిసాన్ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు భారతీయ కిసాన్ సంఘం సజ్జన్పల్లి అధ్యక్షుడు సించట్ నరసింహారెడ్డిపాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ గ్రామ గ్రామాల్లో పార్టీలను ప్రచారం చేస్తూ మొయినాబాద్ కేంద్రంలోని ప్రతి ఇంటిని వారు తిరుగుతూ విరాళాలు వసూలు చేస్తున్నారు సిపిఐ దశాబ్ద కాలం బడుగు బలహీన వర్గాల కోసం రైతాంగ కుల కోసం కార్మికుల కోసం నిరంతరం పోరాడిన పార్టీ ఎర్రజెండా అని వారు కొనియాడారు ఇండ్ల స్థలాల కోసం పింఛన్ల కోసం నిరంతరం పోరాడిన పార్టీని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తూర్పాటి నరసింహులు ఎండి జలీల్ బిక్షపతి బాలమణి సిద్దయ్య ఎండి జాంగిర్ పూరిపాటి నరసింహులు యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సస్పెండ్ అయిన అధికారులు నోరు విప్పాలని బిజెపి వినూత్న నిరసన

**అవినీతిని వెలికి తీసిందే భారతీయ జనతా పార్టీ**

**అవినీతికి పాల్పడిన ఏ ఒక్క రాజకీయ నాయకుడిని వదిలిపెట్టకూడదు**





బడంగ్పేట్ డివిజన్ ఏప్రిల్ 7 (నగర నిజం)మహేశ్వరం నియోజకవర్గం శంషాబాద్ జోన్ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ సర్కిల్‌లో వెలుగులోకి వచ్చిన 150 కోట్ల భారీ అవినీతి కుంభకోణం రాష్ట్రాన్ని కుదిపేస్తోందని బీజేపీ నేతలు మండిపడ్డారు. డిప్యూటీ కమిషనర్‌తో పాటు పదిమంది అధికారులు సస్పెండ్ కావడం ఈ అవినీతి ఎంత విస్తృతంగా జరిగిందో స్పష్టంగా చూపిస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో బడంగ్‌పేట్ బీజేపీ క్లస్టర్ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ అవినీతి కేవలం అధికారుల పని కాదు దీని వెనుక బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన పెద్దల రాజకీయ ఆశీర్వాదం ఉంది. అసలు నేరస్థులు బయటపడాలి" అని డిమాండ్ చేశారు. బీజేపీ కార్పొరేటర్లు ఈ అవినీతిలో ఉన్నారని కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండిస్తూ దోషులు బయటపడతారనే భయంతో బీజేపీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు" అని విమర్శించారు. గత 12 సంవత్సరాలుగా బడంగ్‌పేట్ నగర పంచాయతీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్ దాకా అవినీతి నిరాటంకంగా కొనసాగుతూనే ఉందని, ఈ దోపిడీపై మొదటి నుంచి బీజేపీనే పోరాటం చేస్తోందని తెలిపారు. ఇకపై ఈ పోరాటం మరింత తీవ్రంగా ఉంటుందని, అవినీతి చేసిన ఒక్క నాయకుడినైనా వదిలిపెట్టమని స్పష్టం చేశారు. బడంగ్‌పేట్ సర్కిల్‌లో కాంట్రాక్టర్లు పని చేయకుండానే టెండర్లు మంజూరు చేసి కోట్ల రూపాయలు దోచుకున్నారని, బాలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పాత బాత్రూంలకు పైపై మరమ్మతులు చేసి రూ.40 లక్షలు మింగేశారని ఆరోపించారు. ఈ అవినీతి బాగోతం బయటపడటానికి బీజేపీ ఇచ్చిన ఫిర్యాదులే కారణం. లేదంటే ఈ దోపిడీ ఇంకా కొనసాగుతూనే ఉండేది" అని ఆయన పేర్కొన్నారు. ఈ కేసును సిట్/సిబిఐతో విచారణ చేయాలిసంబంధిత రాజకీయ నాయకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలిప్రజల డబ్బు పూర్తిగా రికవరీ చేయాలి అని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, క్లస్టర్ 2 అధ్యక్షులు వీర కర్ణ రెడ్డి, మీర్పేట్ క్లస్టర్ వన్ అధ్యక్షులు బిక్షపతి చారి, మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ , సీనియర్ నాయకులు సామ సంజీవరెడ్డి, నడికుడ యాదగిరి, గుర్రం మల్లారెడ్డి, పి. శ్రీనివాస్ రెడ్డి ,చీ శ్రీనివాస్ రెడ్డి,̄ భాస్కర్ రెడ్డి, ఎ ప్రకాష్ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, నీల రవి నాయక్, ఐలేష్ యాదవ్, మధుసూదన్ రెడ్డి,లక్ష్మణ్, అంజిరెడ్డి, పుల్లారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, లోకం ముదిరాజ్, లాలా సందీప్, రమావత్ రవి నాయక్, రవీందర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, శురకర్ణ రెడ్డి, మంత్రి కృష్ణ, మారుతి రెడ్డి, పోరెడ్డి నితిన్, బంగారు రాహుల్, భరత్, మంత్రి శ్రీధర్, రామాచారి, యాదిరెడ్డి, అరవింద్,మల్లేష్, ఆంజనేయులు, కిరణ్ రాజ్, పాశం శివ, బడంగ్పేట్ సర్కిల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాదర్గుల్ కాసువాగు భూములపై సుప్రీంకోర్టును తప్పుదోవ పట్టించిన కోహినూరు సంస్థ

**మాజీ రాజ్యసభ సభ్యుడు అజీజ్ పాషా**




నాదర్గుల్ డివిజన్ ఏప్రిల్ 7 (నగర నిజం) రంగా రెడ్డి: జిల్లా:మహేశ్వరం నియోజకవర్గం శంషాబాద్ జోన్ బడంగ్పేట్ సర్కిల్ నాదర్గోల్ కాసువాగు భూముల రైతుల సమస్యలను తెలుసుకోవడానికి వచ్చిన సిపిఐ పార్టీ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు అజీజ్ పాషా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాసుబాబు భూములు సర్వేనెంబర్ 613 లో 373 ఎకరాలు ఉన్నాయని ఇవి ప్రభుత్వ ఆధీనంలో నాదర్గుల్ రైతులు వ్యవసాయం చేస్తుండే వారని మా భూమిలో రైతులు కబ్జాలో ఉన్నారని తెలుసుకున్న కొంతమంది గూండాలు ఆ భూమి ప్రభుత్వ భూమి అని అది వ్యవసాయానికి పనికిరాదని వాటిని కోహినూర్ అనే సంస్థ అక్కడున్న కొంతమంది రాజకీయ నాయకులను ప్రలోభాల పెట్టి ఆ భూమిని లాక్కోవడం జరిగింది తద్వారా నాదర్గుల్ గ్రామ రైతులు ఆ భూమిపై పోరాటం చేసి కోర్టులో కేసు వేశారు. బడా బాబుల ప్రావీణ్యంతో ఆ భూమి వ్యవసాయానికి పనికిరాదని తప్పుడు కథనాలు సృష్టించి అనంతరం సుప్రీంకోర్టులో కూడా ఈ భూములపై అసత్య కథనాలు సృష్టించి రైతుల నుంచి ఆ భూములు స్వాధీనం చేసుకున్నారు. అప్పటినుండి నాదర్గుల్ గ్రామ రైతులు కాసు వాగు భూములపై రైతులు రాజకీయ నాయకులు నిరసనలు వ్యక్తం చేసి ధర్నాలకు దిగడంతో సదర్ కోహినూర్ సంస్థ అలెర్ట్ అయిందని ఆయన తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ భూములను ప్రభుత్వం ద్వారా రైతులకు ఇప్పిచ్చే విధంగా పోరాటం చేస్తామని ఇందులో కొంత భాగం భూమిని పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లెల్లగూడ మాజీ సర్పంచ్ గోపాల్, సిపిఎం రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్, నాదర్గుల్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# -గాంధీ ఆసుపత్రిలో మేడ్చల్ మహిళ మృతి - బంధువుల కోసం పోలీసుల గాలింపు



మేడ్చల్, ఏప్రిల్ 7(నగర నిజం) సికింద్రాబాద్‌లోని గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మేడ్చల్‌కు చెందిన ఓ మహిళ మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని తీసుకువెళ్లేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో, మేడ్చల్ పోలీసులు ఆమె బంధువుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

**వివరాల్లోకి వెళితే...**

మేడ్చల్ పట్టణంలోని ఎల్లమ్మ దేవాలయం సమీపంలో నివాసం ఉంటున్న లక్ష్మి (55) (భర్త: ఈస్తారి) అనే మహిళను కొన్ని రోజుల క్రితం ఓ గుర్తుతెలియని వ్యక్తి శ్వాసకోశ సంబంధిత వ్యాధితో గాంధీ ఆసుపత్రిలో చేర్పించి వెళ్లిపోయాడు. ఆసుపత్రిలో చేర్పించే సమయంలో సదరు వ్యక్తి ఇచ్చిన ఫోన్ నంబర్ (9666782142) కు అధికారులు ఫోన్ చేయగా, అది పనిచేయడం లేదని తేలింది. ఈ క్రమంలో చికిత్స పొందుతూ ఆ మహిళ ప్రాణాలు కోల్పోయింది. ఆమె మృతదేహాన్ని తీసుకువెళ్లేందుకు ఎవరూ రాకపోవడంతో, ఆసుపత్రి అధికారులు మేడ్చల్ పోలీసులకు మరణ సమాచారాన్ని అందించారు. ఈ మేరకు మేడ్చల్ పోలీసులు పూర్తి వివరాలను సేకరించి విచారణ ప్రారంభించారు.

**పోలీసుల విజ్ఞప్తి:**

మృతురాలు లక్ష్మికి సంబంధించిన బంధువులు లేదా తెలిసినవారు ఎవరైనా ఉంటే వెంటనే తమను సంప్రదించాలని మేడ్చల్ పోలీసులు కోరుతున్నారు. ఎవరూ ముందుకు రాని పక్షంలో, జీహెచ్ఎంసీ నిబంధనల ప్రకారం ఆమె మృతదేహాన్ని అనాథ శవంగా పరిగణించి చట్టప్రకారం తదుపరి ప్రక్రియను పూర్తి చేస్తామని మేడ్చల్ పోలీసులు స్పష్టం చేశారు.

# పక్కాగా ముఖ నిర్ధారణ పక్రియ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ బ్యూరో నగర నిజం :మెదక్ జిల్లా జిల్లాలో ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్న వారిని పక్కాగా ఫేషియల్ (ముఖ) నిర్ధారణ ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మెదక్ పట్టణం ఫేషియల్ (ముఖ) నిర్ధారణ ప్రక్రియలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైందని, ఈ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్న వారి నుండి ఫేషియల్ నిర్ధారణ ప్రక్రియను యాప్ ద్వారా చేస్తామన్నారు. ఈ ప్రక్రియ ఈరోజు ,రేపు మెదక్ పట్టణంలోని 7, 20, 21 ,22 వార్డుల్లో కొనసాగుతుందన్నారు. వార్డ్ ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది నాలుగు బృందాలుగా ప్రక్రియలు చేపడుతుందన్నారు. నిర్ధారణ ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. మరణించిన వారిని పెన్షన్ పథకం నుండి తొలగించడానికి, పెన్షన్ పొందుతున్న వారిని నిర్ధారించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శ్రీనివాసరావు, సర్ఫ్ డైరెక్టర్ సోషల్ సెక్యూరిటీ గోపాల్, ప్రాజెక్టు మేనేజర్ గోవర్ధన్ టి. జి ఆస్టిన్, కృష్ణంరాజు, మృనాల్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు నియోజకవర్గంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ : కాట శ్రీనివాస్ గౌడ్





పటాన్‌చెరు : నగర నిజం : సంగారెడ్డి జిల్లాపటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తన నివాసంలో స్వయంగా అందజేశారు. మొత్తం 18 మంది లబ్ధిదారులకు రూ. 7,29,000 మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం స్థానిక నాయకులు మరియు ప్రజల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అవసరమైన కుటుంబాలకు, ముఖ్యంగా వైద్య అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం చేరేలా కృషి చేస్తామని, ప్రజల సంక్షేమం తమకు ముఖ్యమని ఆయన హామీ ఇచ్చారు. లబ్ధిదారులు తమకు అందిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక అగ్నిమాపక భద్రత తనిఖీలు



మెదక్ బ్యూరో: నగర నిజం :సంగారెడ్డి, ఏప్రిల్ 07:తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలోని పరిశ్రమలు, నివాస, విద్యా, వాణిజ్య మరియు ఇతర సంస్థలలో అగ్నిమాపక భద్రత ప్రమాణాల అమలు పై ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి నాగేశ్వరరావు తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ప్రతి వారం ముందస్తు సమాచారం ఇచ్చి సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసి, నేషనల్ బిల్డింగ్ కోడ్ ప్రకారం అగ్నిమాపక పరికరాల ఏర్పాటు, నిర్వహణ, సక్రమ పనితీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా మంగళవారం పటాన్‌చెరు స్టేషన్ అగ్నిమాపక అధికారితో కలిసి పటాన్చెరు,ఐడీఏ పశామైలారం లోని ఎం/ఎస్ న్యూల్యాండ్ లాబొరేటరీస్ లిమిటెడ్, యూనిట్–, ఎం/ఎస్ క్రామ్సన్ రీసెర్చ్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. తనిఖీల సందర్భంగా సంబంధిత సంస్థల సిబ్బందికి అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు, భద్రతా ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. సంబంధిత సంస్థలు నేషనల్ బిల్డింగ్ కోడ్‌కు అనుగుణంగా అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసినట్లు గమనించామని, అయితే కొన్ని పరికరాలు పనిచేయకపోవడం, సరైన నిర్వహణ లేకపోవడం వంటి లోపాలు గుర్తించి, అట్టి లోపాలను వెంటనే సరిదిద్దాలని, అన్ని పరికరాలు ఎప్పటికప్పుడు పనిచేసే స్థితిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాలను ఆదేశించామని తెలిపారు. అదేవిధంగా, అగ్నిమాపక భద్రత ప్రమాణాలు పూర్తి స్థాయిలో అమలు చేసిన తర్వాత అవసరమైన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (చీూజ) కోసం ఫైర్ విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. పారిశ్రామిక సంస్థల యాజమాన్యాలకు అగ్నిమాపక భద్రత పట్ల అవగాహన పెంచడం, ప్రాణాలు, ఆస్తులు మరియు మౌలిక సదుపాయాలను రక్షించడం ఈ ప్రత్యేక తనిఖీ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. జిల్లాలో అగ్నిమాపక భద్రత నియమాలు కచ్చితంగా అమలవుతున్నాయో లేదో నిర్ధారించేందుకు ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# ఘనంగా వరల్డ్ హెల్త్ డే



మెదక్ బ్యూరో: నగర నిజం :మెదక్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏప్రిల్ 8న రక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు, వర్క్ షాప్ లో సురక్షిత ప్రసవాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ వైద్య నిపుణులు, అంగన్వాడీలూ, ఏఎన్ఎంలు, తల్లులు, పాల్గొంటున్నారని ప్రజలందరూ పాల్గొనాలని జిల్లా వైద్యాధికారి డా:శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఘనంగా వరల్డ్ హెల్త్ డేఅంతకుముందు చేగుంట పిహెచ్సి, ధర్మారం పి హెచ్ సి లలో వరల్డ్ హెల్త్ డే సందర్భంగా హెల్త్ క్యాంపు నిర్వహించి గ్రామస్థులతో మాట్లాడారు. పీహెచ్సీ సేవలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం కాపాడుకోవాలని అనర్థాలకు దారి తీయకుండా జాగ్రత్త పడాలని వివరించారు.

# రూ. 20లక్షలకు మాంసం వ్యర్థాల రవాణా వేలం దక్కించుకున్న హమీద్

**నిబంధనలు అతిక్రమిస్తే టెండర్లు రద్దు చేస్తాం**

**మున్సిపల్ కమీషనర్ మధుసూదన్ రెడ్డి హెచ్చరిక..**



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 7::వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ పరిధిలో చికెన్, మటన్, ఫిష్ వ్యర్థాల సేకరణ, రవాణా కోసం చేపట్టిన బహిరంగ వేలంపాట లో హమీద్, ఏజాజ్, రహీమ్ లు పాల్గొనగా..అందులో హమీద్ అనే వ్యక్తి వ్యర్థలా సేకరణ (వేస్టేజ్ ) కి రూ. 20లక్షలకు దక్కించుకున్నారు. మరోవైపు..వ్యర్థాల సేకరణ కోసం ఎజాజ్, అబ్దుల్ రహీం, హమీద్ లు పోటా పోటీగా నువ్వా నేనా అంటూ.. వేలం పాట కొనసాగింది. స్లాటర్ హౌజ్ వేలం రూ. 64వేలకు మరో వ్యక్తి దక్కించుకున్నారు.అనంతరం..చైర్ పర్సన్ నీరజా బాల్‌రెడ్డి, కమీషనర్ మధుసూదన్ రెడ్డిలు మాట్లాడుతూ.. నిబంధనలు అనుగుణంగా కార్యకలాపాలు నిర్వహించాలన్నారు.నిబంధనలు అతిక్రమిస్తే టెండర్లు రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. 31మార్చ్ 2027 వరకు ఈ టెండర్ ఉంటుందని వివరించారు. టెండర్లు పాడిన ధరను ఏడు పని దినాలలో మున్సిపాలిటీకి జమ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మేనేజర్ నరేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రాములు, పలువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్ మెట్ పరిసర ప్రయాణికుల కోసం కొత్త షటిల్ సేవలు ప్రారంభం



హయత్ నగర్, 7 ఏప్రిల్ (నగర నిజం) : హయత్ నగర్ పరిసర ప్రాంతాలైన పెద్ద అంబర్పేట్, అబ్దుల్లాపూర్ మెట్, బాటసింగారం, కొత్తగూడెం ప్రాంతాలకు ప్రయాణించే వారికి సౌకర్యంగా కొత్తగా షటిల్ బస్సు సేవలను ప్రారంభించినట్లు హయత్ నగర్ 1 డిపో మేనేజర్ విజయ్ తెలిపారు. ఆఫ్జల్ గంజ్ నుంచి అలాగే ఎల్ బీ నగర్ నుంచి ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు.ఆఫ్జల్ గంజ్ నుంచి కొత్తగూడెం వరకు ఉదయం 07.25, 07.35, 07.55, 08.10, 10.05, 10.20, 10.35, 10.50, మధ్యాహ్నం 14.55, 15.10, 15.15, 15.30, సాయంత్రం 17.35, 17.50, 18.05, 18.20 గంటలకు బస్సులు నడుస్తాయని వివరించారు. తిరుగు ప్రయాణంలో కొత్తగూడెం నుంచి ఉదయం 08.55, 09.10, 09.25, 09.40, మధ్యాహ్నం 11.35, 11.50, 12.05, 12.20, సాయంత్రం 16.25, 16.40, 16.55, 17.10, రాత్రి 19.05, 19.20, 19.35, 19.50 గంటలకు సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ బస్సుల్లో ఆధార్ కార్డు చెల్లుబాటు అవుతుందని చెప్పారు. రద్దీ సమయాల్లో ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు నడిచేలా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

# పద్మరావు గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ





నార్త్ లాలాగూడ, ఏప్రిల్ 8, (నగర నిజం) :నార్త్ లాలాగూడ డివిజన్ పరిధిలో పద్మరావు గౌడ్ జన్మదిన వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, యువకులు, మహిళలు కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.పాల్గొన్నవారు మాట్లాడుతూ పద్మరావు గౌడ్ సమాజానికి చేసిన సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన కృషి ప్రశంసనీయమని అన్నారు. యువత సామాజిక సేవల వైపు ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, అమర్ బన్సోడ్, పొన్నాల రాజు, ఆశం, గీత దయాకర్, నక్క మధు, సలీం, గోనె శ్రీనివాస్, శేఖర్, బండ నర్సింగ్, అరిఫ్, మహేందర్, సంతోష్, వెంకటేష్, శంకర్, శివ, మహమ్మద్, శంకర్ ఇమ్తియాజ్, భాగ్య, లక్ష్మి, కలావతి, కంకమ్మ, ఆజం, ప్రవీణ్ పాల్గొన్నారు. అంతేకాక ఈ వేడుకల సందర్భంగా స్థానిక ప్రజలకు మిఠాయిల పంపిణీ చేశారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహంగా కొనసాగి స్థానికుల్లో ఆనంద వాతావరణం నెలకొంది.

